# టైంబౌండ్ ప్రమోషన్లలో ఎస్‌సి/ఎస్‌టి రిజర్వేషన్లు - వాస్తవాలు

**- బిఎస్ఎన్ఎల్ఇయు**

సోదరీ, సోదరులారా,

## గత చరిత్ర

- 1983లో ఎన్ఎఫ్‌పిటిఇ (నేటి ఎన్ఎఫ్‌టిఇ) మరియు ఎఫ్ఎన్‌పిటిఓ (నేటి ఎఫ్ఎన్‌టిఓ) తరపున కా॥ ఓ.పి. గుప్తా మరియు కా॥ కె. రామమూర్తి సంతకాలు చేసిన ఓటిబిపి (వన్‌టైం బౌండ్ ప్రమోషన్) ఒప్పందం వలన అప్పటి వరకూ 12 సంవత్సరాలకే ప్రమోషన్లు వస్తున్న ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు అన్యాయం జరిగి 4 సంవత్సరాలు ఆలస్యంగా 16 సంవత్సరాలకు ప్రమోషన్ వచ్చే పరిస్థితి ఏర్పడింది.
- ఈ అన్యాయాన్ని నివారించాలని 1988లో ఇచ్చిన తీర్పులో సుప్రీంకోర్టు ఆదేశించినందున, 16 సంవత్సరాల ప్రమోషన్ వచ్చినవారిలో ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులు రిజర్వేషన్ కోటా కన్నా ఎంతమంది తక్కువ ఉంటే అంతమంది ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు 16 సంవత్సరాల సర్వీసు పూర్తి కాకముందే ఓటిబిపి ప్రమోషన్ ఇచ్చే విధానం అమలులోకి వచ్చింది.
- ఒక అన్యాయాన్ని నివారించేందుకు ఇచ్చిన ఈ కేసులో మినహా సుప్రీంకోర్టు టైంబౌండ్ ప్రమోషన్లలో రిజర్వేషన్లకు అనుకూలంగా తీర్పు ఇవ్వలేదు. ఐటిఐ (ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్)లో టైంబౌండ్ ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలుకు కర్ణాటక హైకోర్టు తీర్పు ఇవ్వగా సుప్రీంకోర్టు దానిని కొట్టివేసింది.
- 1999లో ఎన్ఎఫ్‌టిఇ, ఎఫ్ఎన్‌టిఓలు సంతకాలు చేసిన రీస్ట్రక్చర్ కేడర్ (సీనియర్ టిఓఏ, టిటిఏ, టిఎం) సర్వీసు మరియు ప్రీ రీస్ట్రక్చర్ కేడర్ (టిఓఏ, టెక్నీషియన్, లైన్‌మెన్ మొ॥) సర్వీసు కలిపి 16/26 సంవత్సరాల సర్వీసు అనంతరం ఓటిబిపి/బిసిఆర్ ప్రమోషన్లు ఇచ్చే ఒప్పందంలో ఎస్‌సి/ఎస్‌టి రిజర్వేషన్లు లేవు. ఈ ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలుకాలేదు.
- కేంద్ర ప్రభుత్వోద్యోగులకు 12/24 సంవత్సరాలకు టైంబౌండ్ ప్రమోషన్లు ఇచ్చేందుకు వీలుగా 1999లో ప్రభుత్వం ప్రకటించిన ఏసిపి (ఎస్యూర్డ్ కెరీర్ ప్రోగ్రెషన్) స్కీములో ఎస్‌సి/ఎస్‌టి రిజర్వేషన్లు లేవు (బిఎస్ఎన్ఎల్ లో ఓటిబిపి/బిసిఆర్ లేని కేడర్లకు ఈ స్కీము అమలులో ఉంది).

## రిజర్వేషన్ల సమస్యను పట్టించుకోని ఎన్ఎఫ్‌టిఇ / ఎఫ్ఎన్‌టిఓలు

- ఎన్ఎఫ్‌టిఇ, ఎఫ్ఎన్‌టిఓలు డిఓటిలో పూర్తికాలం గుర్తింపు యూనియన్లుగా ఉన్నాయి. బిఎస్ఎన్ఎల్‌లో 2002 అక్టోబరు నుండి 2004 అక్టోబరు వరకు ఎన్ఎఫ్‌టిఇ గుర్తింపు యూనియన్‌గా వుంది. ఎఫ్ఎన్‌టిఓ దాని భాగస్వామిగా ఉంది. కానీ ఎన్ఎఫ్‌టిఇ, ఎఫ్ఎన్‌టిఓలు తాము కుదుర్చుకున్న ఒప్పందాలలో ఎస్‌సి/ఎస్‌టి రిజర్వేషన్లను పట్టించుకోలేదు. టైంబౌండ్ ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలుకోసం ఏ పోరాటమూ చేయలేదు.

## బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కృషి

- గత నాలుగు సంవత్సరాల గుర్తింపు కాలంలో రీస్ట్రక్చర్ కేడర్స్ ఓటిబిపి/బిసిఆర్ ప్రమోషన్లలో ఎస్‌సి/ఎస్‌టి రిజర్వేషన్లు అమలుచేయాలని బిఎస్ఎన్ఎల్ఇయు అనేక పోరాటాలు చేసింది. మేనేజిమెంటుతో అనేకసార్లు చర్చించింది.
- బిఎస్ఎన్ఎల్ఇయు చేసిన ఈ పోరాటం ఫలితంగా ఈ సమస్యను ప్రభుత్వ పరిశీలనకు (డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ పరిశీలనకు) బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు డిఓటి ద్వారా పంపించింది. కానీ ప్రభుత్వము ఇందుకు అంగీకరించలేదు. చట్టాలూ, కోర్టు తీర్పులూ టైంబౌండ్ ప్రమోషన్లలో రిజర్వేషన్లకు వీలు కలిగించకపోవటమే దీనికి కారణం.
- బిఎస్ఎన్ఎల్ ఎగ్జిక్యూటివ్స్‌కు 18.1.2007న బిఎస్ఎన్ఎల్ ఇచ్చిన ఆర్డర్సు ప్రకారం అమలులోకి వచ్చిన కొత్త టైంబౌండ్ ప్రమోషన్ పాలసీలో ఈ ప్రమోషన్లకు పోస్టులతో నిమిత్తం లేనందున రిజర్వేషన్లు వర్తించవని వున్నది. అయినప్పటికీ ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు కన్సెషన్‌గా టైంబౌండ్ ప్రమోషన్ అర్హత విషయంలో ఎస్‌సి/ఎస్‌టి వుద్యోగులకు స్టాండర్డ్సు సడలింపును అనుమతించింది. (సి.ఆర్.ల ప్రకారం ఇచ్చే గ్రేడింగ్ ఆధారంగా ప్రమోషన్ ఇచ్చే సందర్భంగా అధికారులకు రిలాక్సేషన్) ఈ విధంగా ఎస్‌సి/ఎస్‌టి రిజర్వేషన్ల విషయంలో ఇది ఎన్ఎఫ్‌టిఇ/ఎఫ్ఎన్‌టిఓల ఒప్పందాల కన్నా మెరుగుగా వున్నది.
- బిఎస్ఎన్ఎల్‌లో 4/7/8 సంవత్సరాలకు టైంబౌండ్ ప్రమోషన్లు ఇచ్చేందుకు వీలుగా బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ 30.10.2008న ఒప్పందాన్ని సాధించింది. ఎగ్జిక్యూటివ్స్ ప్రమోషన్ పాలసీలో ఉన్న విధంగానే ఈ ఒప్పందంలో కూడా ఈ టైంబౌండ్ ప్రమోషన్లకు పోస్టులతో నిమిత్తం లేనందున పోస్టుల ఆధారంగా ఇచ్చే రిజర్వేషన్ రూల్సు వర్తించవని, ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు కన్సెషన్‌గా ప్రమోషన్ అర్హతకి సంబంధించిన స్టాండర్డ్సు సడలించబడతాయని వుంది. ఇంతేగాక దీనికి అదనంగా, ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు రాజ్యాంగం కల్పించిన రక్షణలన్నీ అమలు చేయబడతాయనే హామీని ఈ ఒప్పందంలో బిఎస్ఎన్ఎల్ఇయు సాధించింది.
- కాబట్టి ఎన్ఎఫ్‌టిఇ, ఎఫ్ఎన్‌టిఓలు తమకి గుర్తింపు వున్న రోజులలో టైంబౌండ్ ప్రమోషన్లలో ఎస్‌సి/ఎస్‌టి రిజర్వేషన్ల సమస్యను పట్టించుకోలేదని, గుర్తింపు పోయిన తరువాతనే వీరికి ఈ సమస్య గుర్తుకు వచ్చిందని చరిత్ర రుజువు చేసింది. వీరు 1983లో,

1999లో కుదుర్చుకున్న రిజర్వేషన్ల ప్రస్తావనే లేని టైంబౌండ్ ప్రమోషన్ ఒప్పందాలతో పోలిస్తే బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఒప్పందం చాలా మెరుగుగా వున్నదని పైన తెలియజేసిన వాస్తవాలు రుజువు చేస్తున్నాయి.

**కొత్త దృక్పథంతో టైంబౌండ్ ప్రమోషన్ పాలసీలో ఎస్‌సి/ఎస్‌టి రిజర్వేషన్ల కోసం ప్రయత్నిస్తున్న బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్**

- ❖ టైంబౌండ్ ప్రమోషన్లకు పోస్టులతో సంబంధంలేదు. కానీ పోస్టులు వుంటేనే నిర్దేశించిన శాతం మేరకు ఆ పోస్టులలో ఎస్‌సి/ఎస్‌టి రిజర్వేషన్లు సాధ్యమవుతాయి. పోస్టులతో సంబంధంలేని టైంబౌండ్ ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలుజరగాలంటే అందుకు రాజ్యాంగం ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు కల్పించిన రక్షణలకు భంగం కలిగిందని ఒక స్పష్టమైన రుజువును చూపించగలగాలి.
- ❖ ఇందుకోసమే 'రాజ్యాంగం కల్పించిన రక్షణలు అమలు చేయబడతాయి,' అనే హామీని ఒప్పందంలో బిఎస్ఎన్ఎల్ ఇయు చేర్పించింది. టైంబౌండ్ ప్రమోషన్లలో రిజర్వేషన్లు లేనందున ఈ రక్షణలకు ఏ విధంగా భంగం కలుగుతున్నదో వివరించి తద్వారా రిజర్వేషన్లు సాధించే ప్రయత్నంలో బిఎస్ఎన్ఎల్ఇయు ఉన్నది.
- ❖ ఈ విషయంలో కొంత పరిశోధన జరిపిన అనంతరం బిఎస్ఎన్ఎల్ఇయు ప్రధాన కార్యదర్శి కా॥ నంబూదిరి 10.12.2008న రాసిన లెటరులో బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటుకు ఈ క్రింది విధంగా విజ్ఞప్తి చేశారు.
  - రిక్రూట్‌మెంటు వయసు పరిమితి ఇతరులతో పోలిస్తే ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు ఐదు సంవత్సరాలకు సడలించబడింది.
  - దీని ప్రకారం ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులు ఉద్యోగంలో చేరేనాటికి ఇతరులతో పోలిస్తే 5 సంవత్సరాలు ఎక్కువ వయసు కలిగి వుంటారు.
  - ఈ పరిస్థితిలో ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు ఇతరులకు ఒకే కాలవ్యవధితో టైంబౌండ్ ప్రమోషన్లు ఇస్తే ఇతరులకు తక్కువ వయస్సులో, ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు ఎక్కువ వయస్సులో టైంబౌండ్ ప్రమోషన్లు వస్తాయి.
  - ఈ వివక్ష రాజ్యాంగంలో ఆర్టికల్ 38లో వున్న ఆదేశిక సూత్రాలకు విరుద్ధంగా వున్నది.
  - కాబట్టి రాజ్యాంగం కల్పించిన రక్షణలు అమలు జరుగుతాయని ఒప్పందం ఇచ్చిన హామీకి అనుగుణంగా ఈ వివక్షను తొలగించాలి. ఇందుకోసం ఎస్‌సి/ఎస్‌టి ఉద్యోగులకు ఒకటి/రెండు సంవత్సరాలు ముందుగా టైంబౌండ్ ప్రమోషన్లు ఇవ్వాలి.
- ❖ బిఎస్ఎన్ఎల్ఇయు సమర్పించిన ఈ ప్రతిపాదన మేనేజిమెంటు పరిశీలనలో వున్నది.

**ప్రైవేటీకరణకు సూత్రప్రాయంగా అంగీకరించిన ఎన్ఎఫ్‌టిఇ, ఎఫ్ఎన్‌టిఓలు సామాజిక న్యాయం కోసం పోరాడలేవు**

బిఎస్ఎన్ఎల్ఇయు ఏర్పడే సందర్భంగా కుదుర్చుకున్న ఒప్పందంలో ఎన్ఎఫ్‌టిఇ, ఎఫ్ఎన్‌టిఓలు బిఎస్ఎన్ఎల్ ప్రైవేటీకరణను సూత్రప్రాయంగా అంగీకరించాయి. ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా జరిగిన సార్వత్రిక సమ్మెలలో ఇష్టముంటే పాల్గొనండి లేకుంటే లేదని చెప్పి ఎన్ఎఫ్‌టిఇ నాయకత్వం తన సర్కిల్/జిల్లా/బ్రాంచీలలో అత్యధిక శాతాన్ని ఈ సమ్మెలకు దూరంగా వుంచుతున్నది. ఎఫ్ఎన్‌టిఓ ఈ సమ్మెలనువ్యతిరేకిస్తున్నది. కాబట్టి ఎన్ఎఫ్‌టిఇ కూటమికి గుర్తింపు రావటం అంటే ప్రైవేటీకరణకి దారితీయటమే. ప్రైవేటుపరమైతే రిజర్వేషన్లు ఉండవు. ఇందుకు భిన్నంగా ఈ సమ్మెలన్నింటిలో పాల్గొని ప్రభుత్వ రంగాన్ని, సామాజిక న్యాయాన్ని కాపాడేందుకు బిఎస్ఎన్ఎల్ఇయు కృషి చేస్తున్నది.

**విజ్ఞప్తి**

ప్రైవేటీకరణ విధానాలను త్రిప్పికొట్టి ప్రభుత్వరంగాన్ని, పెన్షన్‌ను, ఉద్యోగభద్రతను, సామాజిక న్యాయాన్ని కాపాడుతున్న బిఎస్ఎన్ఎల్ఇయును బలపరచాలని, 21.1.2009న జరుగు యూనియన్ గుర్తింపు ఎన్నికలలో సెల్‌ఫోన్ గుర్తుకు ఓటువేసి బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్‌కు అఖండ విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

**బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్**

**............................ జిల్లా శాఖ**

**ఎన్నికల తేది 21-1-2009** **ఎన్నికల గుర్తు - సెల్ ఫోన్**

**7**

**BSNL Employees Union**

**(BSNLEU)**

